**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 10.06.2017.**

## <u>విజయవాడలో జరిగిన 3వ ఎ.పి స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ మోడరెన్ పెంటతాలన్ చాంపియన్‌షిప్-2017 స్పోర్ట్స్ మీట్</u>

విజయవాడలో నిర్వహించిన 3వ ఎ.పి స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ మోడరెన్ పెంటతాలన్ చాంపియన్‌షిప్-2017 స్పోర్ట్స్ మీట్‌ను ది.28.05.2017 నుండి 30.05.2017 వరకు నగరంలోని దండమూడి రాజగోపాలారావు ఇండోర్ మున్సిపల్ స్టేడియం నందు నిర్వహించడం జరిగింది. విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఎ.ఆర్.పి.సి-433, జి.శ్రీనివాస్ నాయక్, రనింగ్+లీజర్ ఫైరింగ్ విభాగంలో మరియు రనింగ్+స్విమింగ్ విభారంలో 2-బంగారు పతకాలు సాధించగా మరియు ఇన్‌స్పెక్టర్ శ్రీ కానూళ్ళ వెంకటేశ్వర రావు, సి.ఐ సిఎస్‌బి, 40 సంవత్సరాల విభాగంలో స్విమింగ్+రనింగ్ విభాగంలో వెండి పతకాలను సాధించి ప్రతిభ చూపడం జరిగింది.

పతకాలు సాధించి విజయవాడ పోలీస్ శాఖ గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడింప చేసేలా గుర్తింపు తెచ్చినందుకు గాను పోలీస్ కమీషనర్ కార్యాలయంలో మోడల్ సాధించిన శ్రీ కానూళ్ళ వెంకటేశ్వర రావు, సి.ఐ సిఎస్‌బి, జి.శ్రీనివాస్ నాయక్, ఎ.ఆర్.పి.సి-433 లను విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు అభినందించడం జరిగింది.

ఈ కార్యాక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.యస్. గారు, డి.సి.పిలు శ్రీ.జి.వి.జి అశోక్ కుమార్‌గారు, శ్రీ క్రాంతిరాణా టాటా గారు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

-- xx --